


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 18 మే 2025

పేజీలు 8





# టార్గెట్ "రాజంపేట"




## రోజురోజుకు మారుతున్న పరిణామాలు

**-మున్సిపాలిటీలో వైసీపీ హవా తగ్గించేందుకు చర్యలు**

**-టార్గెట్ రాజంపేట అంటూ టిడిపి పావులు**

**-భవిష్యత్తు కోసం ఇప్పటినుండే పై చేయికి యత్నాలు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పార్లమెంటుతోపాటు, అసెంబ్లీ నియోజకవర్గమైన రాజంపేటలో గత కొన్ని వైసీపీ హవా కొనసాగుతుంది. రాష్ట్రమంతా కూటమి గాలి తోలిన రాజంపేటలో మాత్రం ఎంపీ ,ఎమ్మెల్యే రెండు సీట్లు వైసిపి అభ్యర్థులే గెలవడం చూస్తుంటే ఇక్కడ వైసిపి బలం ఎంతో అర్థం చేసుకోవచ్చు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు, అధికారం, వైసిపి నాయకుల అభద్రత భావం, అవసరం ఇలా ఎన్నో కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా అనేక కారణాలతో ఇప్పుడు వైసీపీ కోటలు కాస్త టీడీపీకి మారిపోతున్నాయి. ఇలానే రాజంపేట మున్సిపాలిటీ తో పాటు ఇతర కార్యవర్గాలు పై టిడిపి దృష్టి సారించిందని సమాచారం. శుక్రవారం నాడు జరిగిన కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్లతోపాటు వైసీపీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు కూడా అసంతృప్తి వ్యక్తం చేయడం పట్ల పలువురు టార్గెట్ రాజంపేట అవకాశాలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా రాజంపేట మున్సిపల్ పరిధిలో వైసిపికి బలం ఉన్న ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉండడం, ప్రతిపక్ష పార్టీలో ఉంటే అభివృద్ధి చేసుకోవడం సాధ్యం కాకపోవడం, పనులు జరగకపోవడం ఇలా ఒకటేమిటి అనేక కారణాలతో ఫ్యాన్ కింద నుండి సైకిల్ ఎక్కేందుకు చక చక తమ పావులను కదుపుతున్నారు.




ఇప్పటికే టిడిపి ట్రాప్‌లో కొంతమంది వైసిపి నాయకులు పడ్డారని, సమయం చూసి టార్గెట్ రాజంపేటను పూర్తి చేసేందుకు టిడిపి నాయకులు కూడా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం రాజంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న వ్యవహారం, కౌన్సిలర్ల అసంతృప్తి, అలాగే ప్రతిపక్షంలో ఉంటే పనులు జరగకపోవడం, స్థానిక సంస్థలలో నిధులు అవసరం అనుకుంటే అధికారమే పరమావధి కావడంతో త్వరలో రాజంపేట మున్సిపాలిటీపై టిడిపి జెండా ఎగరవేసేందుకు రూట్‌మ్యాప్ సిద్ధంచేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఝలక్ ఇచ్చేది ఎవరు?

**ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా వైసిపి నాయకులు రాజీనామాలు లేదా పలు మున్సిపాలిటీలులు వైకాపా కోల్పోవడం, చాలామంది వైసిపి నాయకులు టిడిపిలో చేరిపోవడం ఇలా కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లు రోజురోజుకి వైసిపి వర్గాలు టిడిపిలో చేరుతుండడంతో అనేక మున్సిపాలిటీలు, ఇతర కార్యవర్గాలు టిడిపి వశం అవుతున్నాయి. ఇదే బాటలో టార్గెట్ రాజంపేట పేరుతో రాజంపేట మున్సిపాలిటీ తో పాటు భవిష్యత్తులో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని కూడా కైవసం చేసుకునేందుకు టిడిపి వేగంగా పావులు కదుపుతున్నట్టు జోరుగా ఊహగానాలు వినిపిస్తున్నాయి.**

రాజంపేట మున్సిపాలిటీలో వైసీపీకి జలక్ ఇచ్చి టిడిపికి చేయి ఇచ్చి రాజంపేట మున్సిపాలిటీలో టిడిపి జెండా ఎగరవేసేందుకు జలక్కిచ్చే నాయకులు ఎవరా అని పలువురు చర్చించుకుంటున్నారు. అందరూ శాఖాహారులే కానీ చేసిన మాంసాహారం కొంచెం కూడా మిగల్లేదు అనేలా అందరూ విధేయులే మరి జలక్ ఇచ్చేది ఎవరో అని అటు వైసిపి, టిడిపి నాయకులు చర్చించుకుంటున్నారు. మరి టిడిపి పెట్టుకున్న టార్గెట్ రాజంపేట కు చేరుకోవాలంటే మాత్రం టిడిపి వ్యూహాలు టిడిపికి ఉన్నట్లు వైసిపి కూడా మున్సిపాలిటీని నిలబెట్టుకునేందుకు వేగంగా పావులు కదుపుతోంది. మరి రాజకీయాలలో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉన్నారని నానుడిని అమలు చేస్తున్న ఈనాటి రాజకీయ

మిగతా 2లో

# ప్రశ్నార్థకం మారిన విశ్వకర్మ (స్వర్ణకారుల) భవిష్యత్తు

**- దినదినగండంగా బ్రతుకు బండిని నెట్టుకొస్తున్న విశ్వకర్మ వృత్తులు**

**- చేతివృత్తులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**- అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామికీకరణ నేపథ్యంలో యాంత్రీకరణ ముమ్మరం కావడంతో విశ్వకర్మ చేతివృత్తిదారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితులు స్వర్ణకారులు విశ్వ బ్రాహ్మణులకు ప్రాణ సంకటమవుతోంది. పాశ్చాత్య పోకడలతో వినియోగదారులు అభివృద్ధికి తగ్గట్టుగా కార్పొరేట్ జ్యువెలరీ సంస్థలు దూసుకుపోతుంటే చేతివృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న స్వర్ణకారుల పరిస్థితి గోరుచుట్టు పై రోకటిపోటు అన్నచందంగా మారింది. వంశపారంపర్యంగా స్వర్ణకార వృత్తిలోనే కొనసాగుతూ వస్తున్న కుటుంబాలు నేడు ఉపాధికి దూరమై

మిగతా 2లో





# కడప జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి

**-సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల సమస్యలపై వివరణ**

**-సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించిన మంత్రి**

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీవెల్ఫేర్‌శాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సబితమ్మని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

మిగతా 2లో



## పురుగులు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం చౌడసముద్రం పంచాయతీ చెట్లవారిపల్లికు చెందిన సుండు వెంకటరెడ్డి (38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇటీవల కాలంలో పెట్టిన పంటలు చేతికి రాకపోవడంతో తీసుకున్న అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. భార్య వెంకట రమణమ్మ భర్త పురుగుల మందు తాగాడని గమనించి 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుండి తిరుపతి రూయాస్పత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు ములకలచెరువు పోలీసులు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో అమాయక ప్రజలు

**- బి.కొత్తకోట వాసుల ఖాతాల్లో రూ.20 లక్షలు స్వాహా**

**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లు కొత్త పన్నాగం పన్నుతున్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో మేము ప్రభుత్వం తరపున ఫోన్ చేస్తున్నాము అని కొంతమందికి ఫోన్ చేసి మీరు జగనన్న ప్రభుత్వంలో ఏపి స్కీములో ఉన్నారు.ఎంత మొత్తంలో డబ్బులు పడ్డాయి,ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఏపి డబ్బులు పడతాయని వివరిస్తూ వారి అకౌంట్లో ఓటీపీలను కనుక్కొని ఒక్కొక్కరి వద్ద నుండి రూ.50 వేలు,రూ.60 వేల వరకు సైబర్ నేరగాళ్లు దోచుకొన్నట్లు సమాచారం.బి.కొత్తకోట బిసి కాలనీకి చెందిన శంషీర్ వల్లి కుమార్తె షేక్ శబరీన్ తాజ్ ఖాతాలోని 65,000 రూపాయలు స్కామర్లు దోచుకున్నారు.దీంతో బి.కొత్తకోట ప్రజలు లబోదిబోమంటున్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పోలీసు వారు సూచిస్తున్నారు.స్కామెర్లు ఎవరైనా మీకు ఫోన్ ద్వారా అలా సంప్రదిస్తే బి.కొత్తకోట పోలీసులకు గాని లేదా 1903 సైబర్ క్రైమ్ వారిని సంప్రదించాలని సూచించారు.

## విద్యుత్ షాక్ గురై విశ్రాంతి తీసుకుంటున్న సచివాలయ ఉద్యోగిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లె వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు జాకీర్ బామ్మర్ది , సచివాలయ ఉద్యోగి వాజిద్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై గాయాల పాలై చికిత్స నిమిత్తం విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య లు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు పై ఆరా తీసి సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి క్షతగాత్రుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ శంకర్ నాయుడు, సర్పంచ్లు వెంకటనారాయణ రెడ్డి , జనార్దన్ రెడ్డి , మైనార్టీ నాయకులు చాన్ భాషా, ఉపసర్పంచ్ రాజా రెడ్డి, తదితరులు ఉన్నారు.

**పరామర్శ:** లక్కిరెడ్డిపల్లెమండలం లోని పందిలపల్లె గ్రామం జె వడ్డేపల్లికి చెందిన రమణ ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య లు పరామర్శించారు.

**విశ్రాంత విఆర్వో వెంకటసుబ్బారెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లెమండలంలోని గుడ్లవారిపల్లెకు చెందిన విశ్శాంత వి ఆర్ ఓ వెంకట సుబ్బారెడ్డినిపరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య లు పరామర్శించారు.

**వివాహ శుభాకాంక్షలు తెలిపిన గడికోట శ్రీకాంత్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లెమండలంలోని గుడ్లవారిపల్లెకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు వీరారెడ్డి కుమారుడికి ఇటీవల వివాహం జరిగింది.వారి నివాసానికి శుక్రవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రామపురం వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజా రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గంగిరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేంద్ర బాబు, తదితరులు ఉన్నారు.

## ప్రశ్నార్థకం మారిన విశ్వకర్మ (స్వర్ణకారుల) భవిష్యత్తు

**(మొదటి పేజీ తరువాయి)**చతికిలపడ్డాయని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కనీసంరోజువారి ఆదాయం కూడా నోచుకోకపోవడంతో ప్రత్యామ్నాయ పనులను చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, దీంతో కులవృత్తికి దూరమై కూలీ పనులకు కొందరు,మరికొందరు ఇతర ప్రాంత్రాలకు వలసలు వెళ్లిపోతున్నారన్నారు. దానికి తోడు బంగారు ధరలు ఆకాశాన్ని అంటుతుండడం,సామాన్యుల కొనుగోలు శక్తి పడిపోవడంతో బంగారు పనిభారంగా మారిందన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో స్వర్ణకారులు అప్పుల ఊబిలో చిక్కుకొని,తలెత్తుకు తిరగలేక ప్రాణాలను తీసుకుంటున్న పరిస్థితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి .కార్పొరేట్ జ్యువెలరీ సంస్థలకు ప్రభుత్వాలు రాయితీలు ప్రోత్సాహకాలు కల్పిస్తూ అండగా నిలవడం విశ్వకర్మ (స్వర్ణకారుల)కు ఉపాధి పనులు లేక వారి వద్దకు కొనుగోలుదారులు రాక దినదిన గండంగా బ్రతుకు జీవుడా అంటూ జీవితం నెట్టుకు వస్తున్నారని పేర్కొన్నారు. స్వర్ణభరణాలు తయారీలో రోజురోజుకు యాంత్రీకరణ వినియోగం పెరిగిపోవడం,ఈ పరిస్థితులు ఆజ్యం పోసిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృతుల ను నమ్ముకొని శతాబ్దాలు,దశాబ్దాలుగా ఈ రంగంపైనే బ్రతుకుతున్న వారిని ఆదుకోవడంలో వైఫల్యం చెందాయని ఆరోపించారు.ఒక్క మదనపల్లి నియోజకవర్గంలోనే 700 విశ్వకర్మ స్వర్ణకారులు,7 వేలమంది విశ్వకర్మ పంచవృత్తుల కుటుంబాలు వున్నాయిని గుర్తుచేశారు.ఇందులో ముఖ్యంగా మదనపల్లి,పీలేరు, పుంగనూరు,తిరుపతి,పలమనేరు,చిత్తూరు,తంబళ్లపల్లి,ములకలచెరువు ప్రాంతాల్లో స్వర్ణకారులు ఉపాధికి దూరమై రోడ్డున పడే పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో గోచరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.స్వయం ఉపాధి రంగాల్లో భాగంగా చేతి వృత్తులను ప్రోత్సహించే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి తిరిగి వాటికి జీవం పోసి పూర్వపు పరిస్థితి తీసుకురావాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాల నుంచి చేతివృత్తులకు ఎలాంటి ఆర్థిక సహాయం భరోసా అందడం లేదన్నారు.విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా శిక్షణ ఇచ్చి,సర్టిఫికెట్ ఇవ్వడానికే ప్రభుత్వం పరిమితమైతే ఉపయోగమేమిటని ప్రశ్నించారు.స్వర్ణకారులు సైనైడు,నైట్రిక్ యాసిడ్ ఆనారోగ్య పరిస్థితులతో వున్నారని,వారికి ప్రభుత్వం పెన్షన్లు,పక్కా గృహాలు,హెల్త్ స్కీములు,ఉచిత విద్యను అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో స్వర్ణకారుల పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.





## కడప జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి



**(మొదటి పేజీ తరువాయి)**మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మరియు జౌళి శాఖ కడప జిల్లా ఇన్చార్జి మంత్రి తో రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులతో కలిసి రెండు మండలాలకు సంబంధించి పలు అభివృద్ధి విషయాలపై వారితో చర్చించడం జరిగినది. అనంతరం మంత్రి సబితమ్మకి పూలబొకే అందించి సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లోని కడప జిల్లా పరిధిలో గల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలకు సంబంధించి అనేక సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, అందుకు మంత్రిగారు వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మండలాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలియజేసారు. ఆయన వెంట ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, సిద్ధవటం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంట్రాక్టర్ కరెంట్ రమణ, బొబ్బిలి రాయుడు, చలమయ్య యాదవ్, ప్రతాప్ నాయుడు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మద్దిరేవుల గ్రామపంచాయతీ ఈడిగపల్లి , నెహ్రూ నగర్ సోమలవాండ్ల పల్లిలో వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహించి గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేయించి, రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛతపై ర్యాలీ, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రజనీశ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ పరికరాల వలన కలిగే అనార్థాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం మద్దిరేవుల గ్రామ సర్పంచ్ చంద్రమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని , తొట్లను శుభ్రం చేయించి , త్రాగునీటి బోర్లు , మురికానీటి కాలువలను క్లాప్ మిత్రులతో బ్లీచింగ్ చెల్లించడం జరుగుతుందన్నారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి చెత్త , పొడి చెత్త ను వేరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది నందిని, లావణ్య, వైద్య సిబ్బంది విజయ కుమారి, సెక్రటరీలు వేణు గోపాల్, సిరిబాబు, అరుణ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టార్గెట్ "రాజంపేట"

**(మొదటి పేజీ తరువాయి)** నాయకుల తీరును గమనిస్తే మాత్రం టిడిపి టార్గెట్ రాజంపేట పూర్తయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్ పార్టీలో స్విచ్ ఆఫ్ చేసి సైకిల్ బెల్ కొట్టేందుకు రెడీగా ఉన్న మన నేతలు ఎవరు అతి త్వరలోనే తెలియబోతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## రాబోయే ఎన్నికల టార్గెట్ గా

రాబోయే స్థానిక ఎన్నికలు, భవిష్యత్తులో వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజంపేట అసెంబ్లీని టార్గెట్ గా చేసుకుని ముందుగా రాజంపేట పట్టణంలో పాగా వేయాలని టిడిపి గట్టిగానే ప్రయత్నాలు చేస్తుంది.ఇందుకు అధికారం తోడవడం, అభివృద్ధి చేయాలంటే అధికార పార్టీతోనే సాధ్యమని పరిస్థితి ఉండడం, ఇప్పటికే మున్సిపల్ పరిధిలో పరిస్థితి అభివృద్ధి కుంటుపడిందని ఇప్పటికే అనేకమంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేయడం, ప్రస్తుతం గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే టిడిపి తోనే సాధ్యం అనే పరిస్థితి రావడం, ప్రతిపక్షంలో ఉన్న అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండడం, ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక కారణాలతో టిడిపి రాజంపేటలో తమ జెండా ఎగరేసి ఎందుకు స్పష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ముందుకు వెళుతుంది. టిడిపికి ఎంతో ప్రతిష్టగా భావించే మహానాడు ఉమ్మడి కడప జిల్లాలో జరుగుతుండడం, ఇలా టార్గెట్ కడప, టార్గెట్ రాజంపేట అంటూ టిడిపి నాయకులు అష్టమైన టార్గెట్లు పెట్టుకొని మరి వైసిపి కోటలను బద్దలు కొట్టేందుకు పక్క వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారనీ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి చూడాలి రాజంపేటలో గేమ్ చేంజర్ ఎవరో!

సూర్య
ఆదివారం
18 మే 2025

## సౌమ్యనాథ సేవా ట్రస్ట్‌కు శాశ్వత విరాళం




**నందలూరు మేజర్ న్యూస్ :** శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ ఆద్వర్యం లో సౌమ్య నాథ స్వామి ఆలయం నకు వచ్చే భక్తులకు నిర్వహించే శాశ్వత అన్నదాన పథకమునకు రాజంపేటకు చెందిన నిట్టూరు బాబు, మున్ని దంపతులు రూపాయలు 40116/- (అక్షరాల నాలభైవేల నూటపదహారు రూపాయలు) లు సౌమ్యనాథ సేవాట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న మరియు సభ్యులు లంకయ్య గారి సుబ్బరామయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా రామసుబ్బన్న మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా ఆలయం నకు వచ్చే భక్తులకు ప్రతి శనివారం, ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని జయప్రదం నిర్వహిస్తున్నామని అన్నారు.

## మండలంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈ క్రింది కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది అని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాల యము నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు బీట్ ద హీట్ కార్యక్రమం పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగినది. నందలూరు మండలము లోని అన్నీ సచివాలయము ల వద్ద చలివేంద్రం లు ఏర్పాటు చేయడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం ఆవరణం నందు చెట్లను నాటే కార్యక్రమము లో మండల ప్రత్యేక అధికారి రామ చంద్ర నాయక్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు వైద్య సిబ్బంది చే నిర్వహించారు. పశువులకు నీటి తొట్లను ప్రారంభించడం జరిగినది. అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త దిబ్బను తొలగించడం వంటి అంశాలపై, పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల ప్రత్యేక అధికారి యం.రామచంద్రనాయక్, ఎంపిడిఓ. ఆర్.రాధాకృష్ణన్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీ.సునీల్ కుమార్ కార్యాలయ పరిపాలన అధికార పి.హాబీబుల్లాఖాన్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## కృష్ణమూర్తికి డాక్టర్ రేట్ ప్రధానం




**కేవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం జి. కురవపల్లి (గ్రామం), జి. కొత్తపల్లి గ్రామం, కె.వి. పల్లి (మండలం) కి చెందిన మంచూరి యర్రయ్య (దివంగత) కుమారుడు శ్రీ మంచూరి కృష్ణ మూర్తికి ఈనెల 17వ తేదీ శనివారం జెఎన్‌టియు అనంతపురంలో కెమిస్ట్రీలో డాక్టరేట్ (పిహెచ్‌డి) లభించింది. విశ్వవిద్యాలయం యొక్క 14వ స్నాతకోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ మరియు జెఎన్‌టీయూఏ, అనంతపురం వైస్ చాన్స్‌లర్ హెచ్. సుధర్షన్ రావు ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడాక్టర్ కృష్ణమూర్తి వాస్తవానికి 2022లో తన పిహెచ్‌డిని పూర్తి చేశారు, కానీ జార్జియా విశ్వవిద్యాలయంలో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన (పిడిఎఫ్) కొనసాగిస్తూ యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నందున 2024 జనవరి 6న జరిగిన 13వ స్నాతకోత్సవ వేడుకలో డాక్టరేట్ పొందలేకపోయారు. ఇటీవల, ఆయన అదే విశ్వవిద్యాలయంలో తన పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. LC-MS/MS టెక్నిక్ ఉపయోగించి మూడు ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌లో జెనోటాక్సిక్ ఇంప్యూరిటీల పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, గుర్తింపు మరియు పరిమాణీకరణ" అనే శీర్షికతో ఆయన చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఈ అధ్యయనం ఔషధాలలో జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడం, ఇన్-సిలికో పద్ధతుల ద్వారా వాటి సురక్షిత స్థాయిలను నిర్ణయించడం మరియు అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి వాటిని లెక్కించడంపై దృష్టి పెడుతుంది. అనంతపురంలోని జేఎన్టీయూ విశిష్ట కెమిస్ట్రీ ప్రొఫెసర్ మరియు డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ సుబ్బారెడ్డి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన జరిగింది. డాక్టర్ కృష్ణమూర్తి తన పరిశోధనా థీసిస్‌ను తన మొత్తం కుటుంబానికి అంకితం చేశారు, ముఖ్యంగా తన తండ్రి యర్రయ్య మంచూరి (దివంగత) గౌరవార్థం. ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని, ఆయన తల్లి సిద్ధమ్మబీ భార్య రాజేశ్వరిబీ కుమారుడు కేతన్ గణేష్‌బీ మరియు కుమార్తె కోషిత అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు వారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు

# మంత్రి సవితమ్మను కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు





**సిద్ధవటం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మను శనివారం మధ్యాహ్నం పెనుగొండ మంత్రివర్యులు స్వగృహం నందు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ దశరథి రామానాయుడు( దశ), సర్పంచి ప్రతినిధి ప్రతాప్ నాయుడు, వారు మాట్లాడుతూ మండలంలోని మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి మంత్రివర్యులకు వివరించడం జరిగింది అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించారని ఎన్నికల ముందు నారా లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా సిద్ధవటం బహిరంగ సభ నందు మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట బహిరంగ సభలో అధికారంలోకి రాగానే మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వీటన్నిటి గురించి మంత్రివర్యులకు వివరించడం జరిగిందని మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని వారు తెలియజేశారు

## శ్రీ మృత్యుంజయశ్వర శివాలయంలో ప్రారంభమైన విగ్రహ ప్రాణప్రతిష్ట

**- ఈ నెల 18,19 తేదిలలో కుంభాబిషేకం,విశేష పూజలు,అన్నదానం**
**- సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తికొండడ త్యాగరాజు వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం అమ్మచెరువు మిట్ట నందు మదనపల్లి పద్మశాలి సంక్షేమ సంఘం మరియు ఆలయ కమిటి సంయుక్త ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్మాణం జరుపుకున్న శ్రీ మృత్యుంజయేశ్వర శివాలయంలో శనివారం సాయంత్రం నుండి మూడు రోజులపాటు జరిగే విగ్రహ ప్రాణప్రతిష్ట కుంభాభిషేకం కార్యక్రమం భక్తిశ్రద్దల నడుమ ప్రారంభమైందని పద్మశాలి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తికొండ త్యాగ రాజు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు శనివారం సాయంత్రం శ్రీ మహాగణపతి పూజ,అగ్రోదకము,యాగశాల ప్రవేశము,అఖండ దీపారాధన,స్వస్తి వాచనము,పంచగవ్వము,ఋత్విగ్వ రణము,వాస్తు మండల పూజ,వాస్తు హొమము,వాస్తు బలిహరణం,ఆ మంగళహారతి తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను వేద పండితులు దుర్గరాజు,లక్ష్మణరావు, అమరనాథ్,బాలాజీ,గిరి, పవన్ కుమార్, హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించార న్నారు. అదేవిధంగా ఆదివారం శ్రీ మహాగణపతి పూజ,స్వస్తి వాచనం,కలశ స్థాపన,అగ్ని ప్రతిష్ట,మహా గణపతి హొమము,మంత్ర జపము,హొమములు, బింబ శుద్ధి,జలాధివాసము,క్షీరాదివాసము,లఘు పూర్ణాహుతి,మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరుగు తుందని వివరించారు.కావున పుర ప్రజలు,భక్తులు,పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి స్వామివారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బయ్య,ఆలయ కమిటీ అధ్యక్షులు గుత్తి శ్రీరాములు,సభ్యులు ఆమంచి మురళి,జక్కా రమేష్,మురహరి,ఆమంచి రెడ్డప్ప ఆమంచి మధు,సుధా,రెడ్డి శేఖర్,పలవర శ్రీనివాసులు,గుత్తి రాజా పలవర సురేష్,సందా భాస్కర్,జెవి రమణ,జనగం కృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## స్టార్ స్పీకర్ కాంటెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన ఉమ్మడి వెంకటరమణ




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం, సోంపాళ్యం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఉమ్మడి వెంకట రమణ ప్రత్యేకంగా నిలిచారు.ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్వహించిన 2025 స్టార్ స్పీకర్ కాంటెస్ట్‌లో అద్భుతమైన ప్రతిభ కనపరిచిన వారిలో జోన్ 4 స్థాయిలో జరిగిన పోటీలో ఆయన తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు.రీజినల్ స్థాయిలో పోటీ చేసిన 90 మంది ప్రతిభావంతుల నుండి జోనల్ స్థాయికి ఎంపికైన 8 మంది విజేతల్లో వెంకట రమణ తన వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆయన "పవర్ ఆఫ్ పర్స్పెక్టివ్" అనే అంశంపై విశ్లేషణాత్మకమైన మరియు స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. హైదరాబాద్‌లోని ఎఫ్ టి సీసీ ఐ కార్యాలయంలో శనివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రతిభక పురస్కారం అందుకున్నారు.ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూనే, వాక్పటిమలోనూ తనదైన ముద్ర వేయడం నిజంగా అభినందించదగ్గ విషయం. ఆయన సాధించిన విజయం వ్యక్తిగత సామర్థ్యానికి నిదర్శనం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయ వృత్తికే గర్వకారణం. భవిష్యత్తులో ఆయన మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అని తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అందరికీ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

### - మాజీ ఎంపి పి.మధు స్పష్టం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అందరికీ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని మాజీ ఎంపి పి.మధు తెలిపారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు 17 నుండి 26వ తేదీ వరకు విశ్వం విద్యాసంస్థల వద్ద నిర్వహించడం జరుగుతోంది.ఈ శిక్షణ తరగతులు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి,పూర్వ ఎంపీ పి.మధు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పది రోజులు శిక్షణా తరగతులలో సామాజిక బాధ్యత విలువలు నేర్చుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్య,వైద్యం ప్రైవేటీకరణ చేస్తోందని,దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ప్రశ్నించి పోరాడాలని పిలుపునిచ్చారు.చదువుతో పాటు ఉపాధి,కేంద్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీకై ఉద్యమించాలన్నారు.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రిజర్వేషన్లను తుంగలోకి తొక్కుతున్నారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతామని,ఎల్కేజీ నుండి పేజీ వరకు ఉచిత విద్యా అందిస్తామని చెప్పి,నేడు అధికారంలో వచ్చాక ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేయడమే విధిగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వకేట్ సోమశేఖర్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఏ.అశోక్,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.నరసింహా,డి.రమణ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.శ్రీనివాసులు,రవి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


## ముస్లిం పేద విద్యార్థినిలకు డిగ్రీ విద్యను అందించాలని ఎమ్మెల్యే నల్లారికు వినతి



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలంలోని ముస్లిం పేద విద్యార్థినిలకు డిగ్రీ విద్యార్హతను అందించాలని పట్టణంలోని ముస్లింలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం వాల్మీకిపురం తరిగొండ రోడ్డులో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించబడినట్లు ముస్లిం మత పెద్దలు గుర్తు చేశారు. రాష్ట్రంలో నలుమూలల నుండి 500 మంది విద్యార్థినిలు ఉన్నారని ఇంటర్మీడియట్ ఉన్నత విద్యను అభ్యసించు చున్నారని, డిగ్రీ విద్యను చదవాలంటే పేద విద్యార్థినిలకు ప్రైవేటు పాఠశాలల్లో చదివే స్తోమత లేదని ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ చదువులకు దూరపు ప్రాంతాలకు వెళ్లలేక చదువును నిలిపివేసే దుస్థితి ఏర్పడిందని అన్నారు. కావున పేద విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఇంటర్మీడియట్ వరకు ఉన్న కళాశాలను డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలగా మంజూరు చేయవలసిందిగా వారు కోరారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పేద విద్యార్థినిలకు డిగ్రీ విద్యను అందించడానికి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు కువైట్ బాబు పీలేరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ బాషా కలికిరి మండల పార్టీ ప్రెసిడెంట్ నిజాముద్దీన్ వాల్మీకిపురం మైనార్టీ సెల్ అధ్యక్షులు కువైట్ సయ్యద్ భాషా మహల్ మాజీ సర్పంచ్ మొహమ్మద్ అలీ రాజంపేట పార్లమెంట కార్యదర్శి సాదిక్ స్కూటర్ మెకానిక్ ఛాను ఎండీ యూసుఫ్ హనీఫ్ జాఫర్ మస్తాన్ స్థానికులు పాల్గొన్నారు

## మనం సామాజిక సేవా సంస్థ వారి సేవలు అమోఘం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి




**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణంలోని మనం సామాజిక సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మనం సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3, ఆక్సిజన్ అంబులెన్సులు, ఒక ఐసీయూ వెంటిలేటర్ అంబులెన్స్, 2, రథాలు, 8 ఫ్రీజర్ బాక్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మనం సామాజిక సేవా సంస్థ వారు రాయచోటి పట్టణంలోవివిధసేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజులలో మనం సేవా సంస్థవారుమరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు.

## గ్రామాలను స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర చేద్దాం




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** కె.వి.పల్లి మండలం, గ్యారంపల్లి గ్రామ పంచాయతీ నందు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా అన్ని గ్రామ పంచా యతీలలో పరిధిలోస్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా1. జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల నుండి గ్రామ పంచాయతీ కార్యాలయము గ్యారంపల్లి వరకు బీట్ ద హీట్ కార్యక్రమం పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగినది.2. గ్రామ పంచాయతీ కార్యాలయము గ్యారంపల్లి నందు ఈ రోజు చలివేంద్రం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 3. గ్రామ పంచాయతీ ఆవరణం నందు చెట్లను నాటడం జరిగినది 4. మెడికల్ క్యాంపు డాక్టర్లచే నిర్వహించడం జరిగినది5. గ్యారంపల్లి కస్పా నందు పశువులకు నీటి తొట్లను ప్రారంభించడం జరిగినది 6. అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త దిబ్బను తొలగించడం జరిగినది.7. అన్నీ గ్రామ పంచాయతీల నందు పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.పల్లి మండల ప్రత్యేక అధికారి సురేశ్ , మండల పరిషత్తు అధికారి జి సుధాకర్ ,మండల తహశీల్దార్ నరేంద్రకుమార్, మెడికల్ ఆఫీసర్పావనగౌరి, గ్యారంపల్లి గ్రామపంచా యతీసర్పంచ్ కె.రెడెప్ప ,ఎంపీటీసీ కె.సూర్యనారాయణ రెడ్డి , పంచా యతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూధన , పిఆర్ ఏఈ సుబ్రత్ , హౌసింగ్ ఏఈ హరి,ఏపీవో నాగరాజు,మండలస్థాయిఅధికారులు, ప్రజా ప్రతినిధులు,మండలనాయకులు ,కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట సీనియర్ ఆంధ్ర జ్యోతి పాత్రికేయులు ముదాం రామచంద్రయ్య కుమార్తె అనుపమ, వినయ్ నూతన వధూవరులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆశీర్వదించారు. శనివారం రాజంపేట పట్టణం ఎర్రబల్లి రామచంద్రపురం లో ఉన్న ముదాం రామచంద్రయ్య గృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలకు వచ్చిన మంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిని రాజంపేటపట్టణంలోనిముఖ్య నేతలు మేడ విజయ శేఖర్ రెడ్డి, గుగ్గిళ్ళ చంద్రమౌళి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ, ఊటుకూరు చెరువు నీటి సంఘం అధ్యక్షుడు నామ హరినాథ్, గుల్జర్ భాష , చిన్నయ్య , ఎల్ వెంకటసుబ్బయ్య, కె ఎస్ నరసింహ, జంబుసూరి,మనుబోలువెంకటేశ్వర్లు, ధనుంజయ నాయుడు, పుష్ప గుచ్చాలు అందజేసిశాలువాలతోఘనంగా సన్మానించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధి : ఎమ్మెల్యే నల్లారి



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ పరిధిలో అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తన చేతులు మీదుగా అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక స్తోమత లేని బాధితులు అర్థించగా శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధిసహాయం మంజూరు కావడంతో ఆయన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆర్థికంగా అట్టడుగున తొక్కి వేయ బడిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అనేక సవాళ్లు, సంక్షోభాన్ని ఎదుర్కొని అధికమించి రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. 25 మంది లబ్ధిదారులకు 31లక్షల15వేల 776 రూపాయలు పేదలకు చెక్కులు అందజేసి ఆదుకోవడం జరిగిందని అన్నారు.ఆరోగ్యందేశ అభివృద్ధికి మూలమని ఆపదలో ఉన్న పేద కుటుంబా లకు ముఖ్యమంత్రి సహాయనిధి, సాయం ఆశాజ్యోతి కావాలనిఆకాంక్షించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ రాష్ట్ర ప్రజల మన్నన్నలు చూరగొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరోసారి బాధితులందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## రాజంపేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు రాజంపేట మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, పచ్చదనం పెంపొందించడంపై నినాదాలు చేస్తూ గ్రీన్ ఎనర్జీ పై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా చైతన్యం కలిగించారు. ర్యాలీ అనంతరం కొత్త బస్టాండ్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల కోసం చలివేంద్రాలు, ఎండలు మండుతున్న వేల ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండే చర్యలు తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా మూగ జీవుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి కుంటలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. ఈ ర్యాలీని విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్న ప్రజలకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు.



# రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

**- పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి - "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి,మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్ది పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ మోర్ మార్కెట్ సమీపంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమంలో భాగంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని ప్రతి ఒక్కరూ మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గత 3, నెలల నుంచి అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు ,బస్ స్టాపులు, రైల్వే స్టేషన్ లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాల న్నారు. హెల్తీ స్టేట్- హ్యాపీ స్టేట్ లో భాగంగా ప్రజలు ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. మున్సిపాలిటీ వారు ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి తడి చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేసి సంపద సృష్టించే కార్యక్రమం చేపట్టాలన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం సంకల్పించిన లక్ష్యానికి చేరుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా పట్టణంలోని దుకాణదారులు వేస్ట్ మెటీరియల్ ను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలలో మాత్రమే వేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్శ్రీధర్చామకూరి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాల యాలలో మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పరిశుభ్రత కార్యక్రమాలు వేగవంతం చేయాల న్నారు.స్వచ్ఛ ఆంధ్ర





కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా వారికి అవగాహన కల్పించారన్నారు.ప్రస్తుత వేసవి కాలంలో వృద్ధులు, మహిళలు ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మనుషులతో పాటు జంతువుల కూడా సంతోషంగా జీవించే విధంగా జంతువుల సంరక్షణలో భాగంగా అడవి ప్రాంతాలలో ఉన్న జంతువులకు నీటితోట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణం పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి బంగ్లా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బంగ్లా సర్కిల్ నందు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో స్వర్ణాంధ్రస్వచ్ఛ్ఆంధ్రకార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మున్సిపల్కమిషనర్వాసుబాబు, పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కోడింగ్ నైపుణ్యాలను ఇంజనీరింగ్ విద్యార్థులు పెంపొందించుకోవాలి

**– మిట్స్ కళాశాలలో ఒక్కరోజు వర్క్ షాప్**





**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం,ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఐఈఐ స్టూడెంట్ చాప్టర్తో కలిసి,స్మార్ట్ ప్రాబ్లమ్ సాల్వింగ్ : రియల్-వరల్డ్ ఛాలెంజెస్ విత్ కోడ్ అనే అంశంపై శనివారం కళాశాల ప్రాంగణంలో ఒకరోజు వర్క్షాప్ను నిర్వహించినారు.వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్),స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీ రింగులో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీనియర్ గ్రేడ్)గా పనిచేస్తున్న డాక్టర్ కోనాథం సుమలత రిసోర్స్ పర్సనుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సమర్థవంతమైన కోడింగ్ వ్యూహాలను విద్యార్థులకు వివరించారు.స్మార్ట్ కోడింగ్ టెక్నిక్లు,అల్గోరిథమిక్ థింకింగ్ మరియు డైనమిక్ ఇండస్ట్రీ ఎన్విరాన్మెంట్లలో లాజికల్ సమస్య పరిష్కారం యొక్క ప్రాముఖ్యతపై దృష్టి పెట్టాలని విద్యా ర్థులకు తెలిపారు.హ్యాండ్స్-ఆన్ మరియు ఇంటరాక్టివ్ సెషన్ ను ఈ కార్యక్రమంలో నిర్వహించారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో,సాంకేతికత జీవితంలోని ప్రతి అంశాన్ని విస్తరించి ఉన్నచోట, సమర్థ వంతమైన కోడ్తో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం ఆధునిక ఇంజనీర్లకు కీలకమని,నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు.కంప్యూటేషనల్ థింకింగ్ను అభివృద్ధి చేయడం ఆటోమేషన్, ఆప్టిమైజేషన్ సిస్టమ్స్ డిజైన్ వంటి రంగాలకు ప్రోగ్రామింగ్ భావనల నువర్తిం పజేయడంపైదృష్టిపెట్టిలని అన్నారు. అవసరాల విశ్లేషణ అల్గోరిథం డిజైన్ నుండి ఆప్టిమల్ కోడ్ రాయడం పరీక్ష వరకు సమస్యను చేరుకోవడంలో వివిధ దశలను ఆమె పరిశీలించారు.నిజజీవిత కేస్ స్టడీస్ కోడింగ్ ఉదా హరణలను ఉపయోగించి, ప్రోగ్రామ్ సామర్థ్యాన్ని ఎలా గణనీయంగా మెరుగుపరు స్తాయోఆమెప్రదర్శించారు. వర్క్షాప్ఇంటరాక్టివ్ప్రశ్నోత్తరాలసెషన్తో ముగిసింది. దీనిలో డాక్టర్ సుమలత విద్యా ర్థుల ప్రశ్నలకు సమాధా నమిచ్చారు.కార్యక్రమంలోవిభాగాధిపతిడాక్టర్ శ్రీదేవి ,డాక్టర్నిధ్యా,కో-ఆర్డినేటర్ఇ.గాయత్రిపాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అధికారులు ప్రజా సమస్య లను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతని చ్చి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించి నప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుం దన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ముందుకు వెళు తుందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.


# ములకలచెరువు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక...

**– గౌరవ అధ్యక్షుడిగా పాలగిరి గౌరీ శంకర్ – అధ్యక్షుడిగా పఠాన్ ముస్తఫా**



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్నూతన కమిటీని శనివారం ఏక గ్రీవంగా ఎన్నిక జరిగింది.గౌరవ అధ్యక్షుడిగా పాలగిరి గౌరీ శంకర్, అధ్యక్షుడిగా పఠాన్ ముస్తఫా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా బత్తుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఇడగొట్టి విజయ్ కుమార్, కోశాధికారిగా ములకలచెరువు ప్రతాప్ కుమార్ ఎన్నిక య్యారు. అలాగే కమిటీ సభ్యులు ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు పాలగిరి గౌరీ శంకర్, అధ్యక్షుడు పఠాన్ ముస్తఫాలు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పాత్రికేయులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తేతగినవిధంగాబుద్ధి చెబుతామన్నారు.

# కొత్త మాధవరంలో స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం భాగంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామ సచివాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శి నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ వైద్య సేవలు అందించేందుకు 104 ద్వారా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఎండలకు వృద్ధుల వికలాంగుల బాటసారిల దాహం తీర్చేందుకు చలివేందర్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో 104 ద్వారా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందనిఈ క్యాంపులో వైద్యులు రోగులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నారుఅన్నారు అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్టలోర్యాలీ




**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో శనివారం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండు గ్రామ పురవీధులలో పారిశుద్ధంపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాహసిల్దార్ ఏవి రవణమ్మ,, ఎంపీడీవో గౌస్ బాషా, ఈవో పి ఆర్ డి, లు హాజరై , స్వర్ణాంధ్ర స్వచ్ఛందర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకారం ఎంత అవసరమన్నారు తమ ఇంటి ముంగట చెత్త చెత్తరాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు నీరు విలువ ఉండే చోట దోమలు వ్యాప్తి చెందకుండా నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలన్నారు వైద్యులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి దోమల వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి ఆశ వర్కర్లు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## పీలేరులో జరగనున్న సర్వసభ్య సమావేశానికి తరలిరండి

– ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరగనున్న సర్వసభ్య సమావేశానికినియోజకవర్గవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు తరలి రావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈనెల 27, 28, 29 మూడురోజులపాటుకడపలోజరిగే మహానాడు కార్యక్రమం జరగనున్నట్లు అందులో భాగంగా ఈనెల 19న సోమ వారం 10 గంటలకు పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.కావున పీలేరు నియోజకవర్గంలోనిమండల,పట్టణఅధ్యక్ష కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# పుల్లంపేటలో జోరుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

అధికారుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాల నిర్వహణ






**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం, పుల్లంపేట గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల లో పలు కార్యక్రమాలు చేపట్టారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయం నుండి పుల్లంపేట నాలుగు రోడ్ల కూడలి వరకు బీట్ ద హీట్ కార్యక్రమంపై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగినది.పుల్లంపేట గ్రామపంచాయతీలో బస్టాండ్ వద్ద చలివేంద్రం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 3. మండల పరిషత్ కార్యాలయం ఆవరణం నందు చెట్లను నాటడం జరిగినది.మెడికల్ క్యాంపు డాక్టర్లచే నిర్వహించడం జరిగినది.దలవాయిపల్లి గ్రామపంచాయతీ నందు పశువులకు నీటి తొట్లను ప్రారంభించడం జరిగినది.అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త దిబ్బను తొలగించడం జరిగినది.పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల ప్రత్యేక అధికారి, కార్యాలయపరిపాలనఅధికారివైశ్రీధర్‌రెడ్డి,పుల్లంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విస్తరణాధికారి కేముత్తయ్య,ఆర్డబ్ల్యూఎస్ఏఈదినేష్,అందరుమండలస్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది






# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ప్రశాంత్ నగర్ నందు స్థాపించిన బెటర్ లైఫ్ ఆయుర్వేద హాస్పిటల్ అండ్ పంచకర్మ సెంటర్ మరియు ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక జబ్బులైన కీళ్ళ నొప్పులు,సయాటిక,డిస్క్ ప్రోలాప్స్, జీర్ణకోశ సమస్యలు, చర్మ రోగాలు,ఆస్తమా, అల్సర్, స్త్రీల సమస్యలు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపణీ చేశారు.సుమారు 150 పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. సిద్ధారెడ్డి,మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ భాను ప్రకాష్,స్టేట్ ప్రెసిడెంట్ డా.రాజేష్, యం.పి.ఎ వైస్ ప్రెసిడెంట్ డా.అజమతుల్లా, స్టేట్ సెక్రటరీడా.అశోక్ వర్ధన్,ఆర్గనైజేషన్ సెక్రటరీ డా.నారాయణ, డా.రవి,బెటర్ లైఫ్ అయుర్వేదిక్ హాస్పిటల్ స్థాపకులు,డాక్టర్ దివ్య,డాక్టర్ దీప్తి,డాక్టర్ సుందరవదన,డాక్టర్ దిసికా శర్మ, డా.రూపేష్,గాయత్రి ఆయుర్వేద హాస్పిటల్నిర్వాహకులుడా.ఇందు ప్రియదర్శినితదితరులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కారకులైన విజయభారతి స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

– ఎయిడ్స్ వ్యాధితో జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం – జిల్లా కుష్టు, ఎయిడ్స్,టిబి అధికారి డాక్టర్ శైలజ

**రాయచోటి,మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధితో తమ జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ నెల 18న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా రాయచోటి లోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి డైట్ కళాశాల వరకు సాయంత్రం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు సైలెంట్ ర్యాలీ నిర్వహించబడుతుందని జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈనెల 18న రాయచోటిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "మేము గుర్తించుకుంటాం మేము మాట్లాడతాం మేము నడిపిస్తాం" అనే థీమ్ తో ఈ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు.

# రెడ్డిపల్లి రైల్వేస్టేషన్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

## డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి – రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ ను పరిశీలించిన కమిటీ సభ్యులు





**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరునియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట మండలంలో ఉన్న రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ ను శనివారం డి ఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ బ్రిటిష్ కాలంలో ఎలిజబెత్ రాణి ప్రారంభించింది. రైల్వే స్టేషన్ గుండా చెన్నై ముంబై తదితర సుదూర ప్రాంతాలకు రాకపోకలు నిర్వహిస్తూ ఉన్నారు. గతంలో ఈ రైల్వే స్టేషన్ నుండి తమలపాకులు నిమ్మకాయలు ఇతర సామాగ్రి, బొగ్గు నిత్యం రవాణా జరుగుతూ ఉన్నాయి అయితే కాలక్రమేన రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ కనుమరుగు కావడంతో ఈ రైల్వే స్టేషన్ లో రైలు నిలుపుదల లో లేకపోవడంతో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డికి రెడ్డిపల్లి గ్రామ ప్రజలుతమసమస్యనువినతిపత్రం రూపంలో సమర్పిం చారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి వైష్ణవి అశ్విన్ ను కలిసి రెడ్డిపల్లి రైల్వే స్టేషన్లో రైళ్ల స్టాపింగ్ కల్పించాలని తెలిపారు దీనికి స్పందించిన మంత్రి గుంతకల్లు రైల్వే ఆర్‌ఎంకు రిఫర్ చేశారు. రైల్వే ఆర్ఎం సానుకూలంగా స్పందించి ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కడప డివిజన్ సిసి సురేంద్రనాథ్ రెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కేశవ్ ప్రసాద్ రైల్వే స్టేషన్ ను పరిశీలించారు.భారీ సంఖ్యలో ప్రజలు





చేరుకొని తమకు రైలు నిలుపుదల చేయాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు చుట్టుపక్కల సుమారు 30 గ్రామాల ప్రజలు ప్రతిరోజు నిత్యం తిరుపతి కడప సుదూర ప్రాంతాలకు వెళుతూ ఉంటారు ఈ యొక్క స్టేషన్ నిలవడంతో ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థులకు వృద్ధులకు చాలామందికి మేల్పవుతుందని వాళ్లు తమ దృష్టికి తీసుకువెళ్లారు దీని స్పందించి వారు ఉన్నత అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్ వెంకటసుబ్బయ్య ,శంకర్ రెడ్డి, రమణ, నరేంద్ర ,జనార్ధన, రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, సుదర్శన్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

## – ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం – చిప్పిలిలో ఘనంగా తాగునీటి బోరు ప్రారంభం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం మౌలిక సదుపా యాల కల్పనకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ నిధులతో చిప్పిలిలో వేసిన తాగునీటి బోరును స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు బీదం గురునాథ్ యాదవ్ ,జెసిబి మధుసూదన్ రెడ్డి,చెంద్రాయుడు, ఖాదర్,నయాజ్, కిరణ్, ఈశ్వర్ నాయుడు,జెసిబి వేణు,పసుపులేటివినోద్‌కుమార్,బండి ఆమర,జీవి నాయుడు ,దుబ్బి గాళ్ల భాస్కర్ తదితరులు పూలమాల, శాలువాతో ఘనస్వాగతం పలి కారు. ఈసందర్భంగాఎమ్మెల్యే జహా మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలుకల్పనకుఅధికప్రాధాన్యతనుఇస్తున్నామన్నారు. మురుగు నీటి కాలువలు,సిసి రోడ్ల నిర్మాణం,తాగునీటి సమస్య పరి ష్కారంపై ప్రత్యేక దృష్టి సారించా మన్నారు.ఇప్పటికే నియోజ కవర్గం లోపలు అభివృద్ధికార్యక్రమాలకుశ్రీకారం చుట్టామని, మరింత అభివృద్ధే లక్ష్యం గాపనిచేస్తామనిఆయనస్పష్టంచేశారు.ఇక చిప్పిలి గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి వేసిన తాగునీటి బోరులో పుష్కలంగా నీరు పడ్డాయనిఆ బోరునునేడు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా మరోబోరుమంజూరుచేయడంజరిగిందనిఆయనతెలిపారు. అనంతరం యువనాయకుడుబీదంగురునాథ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ఎమ్మెల్యే షాజ హాన్ బాషా పనిచేస్తున్నారని, ముఖ్యంగా చిప్పిలిఅభివృద్ధికిఆయనప్రత్యేకచొరవచూపుతున్నార న్నారు. చిప్పిలిగ్రా మస్తుల తాగునీటి సమస్య పరిష్కా రానికి బోర్లను మంజూరు చేసి నందుకుప్రజలతరఫునఆయనకుకృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# రాములుగుడిలో ధ్వజస్తంభాన్ని ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం, పందిళ్ళపల్లె గ్రామం, జె కొత్తపల్లిలోని రాములుగుడిలో నూతనంగా ఏర్పాటుచేసిన ధ్వజస్తంభాన్ని ఆవి ష్కరిం చారు. అనంతరం మంత్రి వర్యులు భక్తి శ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ మండ పానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జె కొత్తపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక పంచాయతీ కార్యా లయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేసినపంచాయతీఈవోప్రసాదరావు సర్పంచ్ బుడిగి శివయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ డం జరిగినది. వివరాల్లోకెళ్తే పంచాయతీ కార్యాలయంలో పని మీద వస్తున్న సామాన్య ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగ కరంగా ఉంటుందని ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారుమాజీ ఉపసర్పం చ్ నార్జాల హేమరాజ్, వార్డు మెంబర్ నవీన్ గ్రామపంచాయతీసిబ్బంది సుధీర్, ఎంపీడీవో సిబ్బంది చంద్రబాబు, అంకిపల్లిభువనేశ్వర్, సంజు మొదలగువారు ఈ చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నమ్మిన భక్తులను కాపాడుతున్న గర్నిమిట్ట ఎల్లమ్మ దేవత



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం గర్నిమెట్ట లో వెలిసిన ఎల్లమ్మ దేవత తనను నమ్మిన భక్తులను ఎల్లవేళలా కాపాడుతుందని ప్రతి సంవత్సరం మే నెల 15వ తేదీ తరువాత ఎల్లమ్మ దేవత తిరునాళ్ళు జరుగుతుంది ఈ తిరునాళ్ల రెండు రోజుల మునుపే ఆలయ కమిటీ వారు ఆలయానికి రంగులు వేయించి విద్యుత్ దీపాలను అలంకరించి చాటింపు వేయించారు. భక్తులకు కొంగుబంగారమైన ఎల్లమ్మ తల్లి తిరునాళ్లు ఎప్పుడొస్తుందా ఎప్పుడెప్పుడు ముడుపులు చెల్లించాలని భక్తుల ఎదురు చూస్తుంటారు. ఈ దేవతకు ప్రత్యేకమైన చరిత్ర ఉన్నది సుమారు 300 సంవత్సరములు మునుపు గర్నిమిట్టలో 10 ఇండ్లు మాత్రమే ఉండేవి. క్రమేపి అవి పెరిగి వందల ఇండ్లు అయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. వారి కథనం మేరకు గర్నిమిట్టలోయాదవ కుటుంబం ఉండేదట వీరు పశువుల పాకలో తమ పశువులు కట్టే వారట ఆ పశు వుల పాకలో నల్లటి రాయి కనబడిందట ఆరాయిని తీసుకెళ్లి దూరంగా పారేసారట మరుసటి దినం అదే రా పశువుల పాకలో మళ్లీ కనిపించిందట దానిని మళ్లీ పారవేశారట అయినప్పటికీ నిఅదే రాయి అక్కడికి చేరడంతో ఆ రాయిని దూరంగా బండపై వేశారట రాయికి రక్తం రావడంతో వారు భయపడి ఆ రాయిని తీసుకుని వచ్చి పశువుల పాకలో ప్రతిష్టించారట ఒకరోజు ఆ రాయి కలలో కనబడి తన పేరు ఎల్లమ్మ దేవత అని నన్ను నమ్మి వచ్చినా వారి అందరికీ ఆదుకుంటానని చెప్పడంతో భక్తులు చిన్నపాటి ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం పూజలు చేసేవారట ఇలా సంవత్సరాలు గడిచే కొద్దీ ఎల్లమ్మ దేవత మహత్యం పెరిగి నేడు అత్యంత వైభవంగా ఆలయం దగ్గర తిరునాళ్ళు జరుగుతున్నది. అన్నమయ్య జిల్లాలోనే కాకుండా కడప, నెల్లూరు, తిరుపతి ప్రాంతాల నుండి కూడా భక్తులు వచ్చి తమ మొక్కుబడులను తీర్చుకొని వెళుతుంటారు. కుటుంబ సభ్యులు చాందిని బండ్లతో ఇక్కడికి వచ్చి అన్నదానం చేస్తుంటారు. ఈ ఆదివారం రాత్రి సుమారు 200 వందల చాందిని బండ్లతో వచ్చి పూజలు చేసి వెళ్తుంటారు ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎల్లమ్మ దేవత జాతరను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ తిరుణాలలోఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు సంఘటనలు జరగకుండా కె.వి.పల్లి ఎస్సై చిన్న రెడ్డప్ప పర్యవేక్షిస్తున్నారు.



# అనంతరాజుపేట అరుంధతి వాడలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛభారత్




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంత రాజుపేటఅరుంధతి వాడలో శనివారం స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఈ సందర్భంగా అరుంధతివాడలో పలుపరిసరాలనుపరిశుభ్రంచేసి ఎండాకాలా న్ని దృష్టిలో ఉంచుకొని ఆ సమయంలో ఎలా ఉండాలో అరుం ధతీలకు తెలియజేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా అరుంధతి వాడ లోపూర్తిస్థాయిలోమురికిప్రాంతాలను లేకుం డా కలుషిత నీరు, నీటి గుంటలులేకుండా స్వచ్ఛందంగా గ్రామస్తులు సమిష్టిగా పరిశు భ్రంగా చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బండారు మల్లికార్జున, గ్రామ కార్యదర్శి హరితా రెడ్డితో పాటు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారని, అదేవిధంగాఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లుఉపసర్పంచ్‌సుబ్రహ్మణ్యం తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్‌తో భారత సైన్యం సత్తా చాటింది

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శనివారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు కూటమి నాయకులు కలిసి పెట్రోల్ బంక్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాల పై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసినందుకు జాతీయ పతాకాలను పట్టుకొని తిరంగ ర్యాలీ నీ నిర్వహించారు..భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రాణ త్యాగాలు చేసిన వీర జవాన్లకు శ్రద్ధాంజలి అర్పిస్తూ దేశ భక్తిని ప్రోత్సహించేలా ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన ప్రతి ఒక్క సైనికులను సైనికుల ప్రాణ త్యాగాలను ఎన్నటికీ మరిచిపోలేనివని తెలియజేశారు.అనంతరం మూడు రోడ్ల కూడలిలో స్వచ్ఛ భరత్ కార్యక్రమంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరిపల్లి జయ చంద్రారెడ్డిపరిసరాలను గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్నందుకు శానిటైజర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, బీజేపీ నాయకులు గోపాల్ రెడ్డి ఎంపీడీఓ హరి నారాయణ మండల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా ఎల్లటూరు శ్రీనివాసరాజు జన్మదిన వేడుకలు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్చార్జి ఎల్లటూరు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను రాజంపేట పట్టణంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తుననిర్వహించారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు రాజంపేట పట్టణం భువనగిరి పల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఊటుకూరు, భువనగిరి పల్లి గ్రామస్తులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎల్లటూరు శ్రీనివాసులు రాజులచే కేకును కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భువనగిరి పల్లెల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శ్రీనివాసరాజుకు ఊటుకూరు గ్రామానికి చెందిన జనసేన నాయకులుపెడకాలసుధాకర్,పెడకాల వెంకట సుబ్బయ్య ,సాంబారురాజశేఖర్,శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పల్లి గ్రామానికిచెందిన కంబయ్య గారి శివయ్య, మల్లెం సుబ్బయ్య, కోలాటం హరి, కొండ హరి, జనసేననాయకులుకార్యకర్తలుభారీగా పాల్గొన్నారు.



# సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

– హాజరైన డిఎల్ డిఓ అమరనాథ్ రెడ్డి,ఎంపీడీవో తాజ్ మస్రూర్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,కురవంక గ్రామపంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీ పరిధిలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో సర్పంచ్ పసుపులేటి చలపతి,డిఎల్ డిఓ అమరనాథ్ రెడ్డి,ఎంపీడీవో తాజ్ మస్రూర్ పంచాయతీ కార్యదర్శి షబానా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజల ఆరోగ్యం,పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోందన్నారు.ప్లాస్టిక్ ఎక్కువగా వాడడం వల్ల క్యాన్సర్,ఇతర ప్రాణాంతకమైన జబ్బులు సోకే అవకాశం ఉందన్నారు.అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలని వీరు పిలుపునిచ్చారు.కురవంక గ్రామపంచాయతీ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సచివాలయంకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, కార్మికులకు మండు వేసవిలో దాహార్తిని తీర్చేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు.చలివేంద్రంలో ఏర్పాటు చేసిన మట్టి కుండలోని నీళ్లను సర్పంచ్ తాగారు.ఈ నీళ్లను పలువురికి అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ అమరనాథ్ రెడ్డి,ఎంపీడీవో తాజ్ మస్రూర్,సెక్రెటరీ షబానా,ఉప సర్పంచ్ నాగరాజ,వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, సచివాలయం ఉద్యోగులు,పారిశుధ్య కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా పని చేయాలి

– డిఆర్డీఏ పిడి బండి.సత్యనారాయణ



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం మెరుగైన జీవనో పాధుల కల్పనే లక్ష్యంగా పని చేయాలని డిఆర్డీఏ పిడి బండి.సత్యనారాయణ పేర్కొన్నారు. షెనివారం నాడు మండల సమాఖ్య కార్యా లయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సభ్యులకు మెరుగైన జీవనోపాధుల ఆలోచన కల్పించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు.సమీకృత వ్యవ సాయం లో మంచి జీవనోపాధులు,ప్రకృతి సమతుల్యత, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మునగసాగు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు.మండలంలో 100 ఎకరాల్లో మునగ వ్యవసాయ ద్వారా ప్రోస్సెస్సింగ్ యూనిట్ కు ఈ మండలంలో ప్రణాళికలు తయారుచేయడం జరుగుతోందన్నారు.మండల వ్యవసాయ ఉత్పత్తి దారుల సామాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే సేకరణ కేంద్రం మండలంలోని రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి,వెలుగు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ జిల్లాకే ఆదర్శంగా పిలుపుతాం

ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె డంపింగ్ యార్డ్ నిజమైన బృందావనాన్ని తలపిస్తోందని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కల నాటే కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ డంపింగ్ యార్డ్ జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, తరుగు శివారెడ్డి, సర్పంచ్ నీలూఫర్, టిడిపి నాయకురాలు సిద్ధమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్, ఏపీవో అంజన్నప్పలు కొనియాడారు. ఈ యార్డులో విశాలమైన ప్రదేశం, వర్మీ కంపోస్ట్, మొక్కల పెంపకం, నిర్వహణపై ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, కార్యదర్శి రామకృష్ణ చొరవతో పంచాయతీ సిబ్బంది భాస్కర్, మనోహర్, గ్రీన్ అంబాసిడర్ల కృషిని కొనియాడారు. అనంతరం బస్టాండ్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ, కార్యాలయావరణంలో పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, స్వచ్ఛ భారత్ పై అవగాహన కార్యక్రమం తో పాటు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సుజాత,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, టిడిపి నాయకులు నర్సింహులు, లోకేష్ రెడ్డి, రామాంజులు, మాదారపు చంద్రశేఖర్, శ్రీనివాసులు కార్యదర్శి సోమశేఖర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, లోకేష్, మాదారపు చంద్రశేఖర్, శ్రీనివాసులు, పద్మావతి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి పిడికిలి బిగించి పటిష్టం చేస్తాం..

– టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోటకొండ క్లస్టర్ లోని నాలుగు పంచాయతీలలో టిడిపి ఉక్కు పిడికిలి బిగించి పటిష్టం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో క్లస్టర్ ఇన్చార్జులు బిఎంఆర్, బేరి శ్రీనివాసులు, సిద్ధమ్మ, మాజీ ఎంపీటీసీ రాజేష్, చిన్న రెడ్డప్ప, గాలి మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికలలో కోటకొండ, కుక్కరాజుపల్లి, రెడ్డి కోట, ఎగువతాండ అధ్యక్షులుగా ఉప్పు వెంకటరమణ, మదనమోహన్, శ్రీనివాసులు, చందు నాయక్ ఉపాధ్యక్ష, కార్యదర్శి, సభ్యులు ఏకగ్రీవమయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎంపికకు సహకరించిన తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డి, రెడ్డప్పరెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపి కోటకొండ క్లస్టర్ లోని నాలుగు పంచాయతీలలో భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో జయచంద్ర రెడ్డి ఆశీస్సులతో ఘన విజయం సాధించడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలుఅందజేసితెలుగుదేశంపార్టీబలోపేతంచేయడానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ ఎన్నికలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, తరుగు శివారెడ్డి,తులసీధర్‌నాయుడు,నిజాముద్దీన్,శేఖర్‌రెడ్డి,ఆదిరెడ్డి, గురునాథ్ రెడ్డి, మాధవి,లక్ష్మయ్య,బ్రహ్మయ్య,బాబాజాన్‌నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# చంద్రబాబు పాలన ఘోర వైఫల్యం



- లిక్కర్ వ్యవహారంలో ఇప్పటి వరకూ ఎలాంటి ఆధారాలు చూపడం లేదు
- మాజీ ఐఏఎస్ అధికారి ధనంజయ రెడ్డి, మాజీ ప్రభుత్వ అధికారి కృష్ణమోహన్ రెడ్డిల అరెస్టులను ఖండిస్తున్నాం
- సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చంద్రబాబు చేస్తున్న కుట్రపూరిత, కక్ష్యా రాజకీయాలు రాష్ట్రాన్ని, ప్రజలను దెబ్బతీస్తున్నాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను చూస్తే పూర్తిగా కక్షపూరితమైనటువంటి రాజకీయాలు చేస్తున్నాంన్నారు. ప్రజలు ఏదైతే ఆశిస్తున్నారో, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల ఈ రకంగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కుట్రపూరితంగా వ్యవహరిసున్నార న్నారు. సిన్సియర్ అధికారులగా పేరొందిన ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి లను నిర్దాక్షిణ్యంగా మూడు రోజుల పాటు విచారణ చేసి, వాళ్ళకు తెలిసిన విషయాలను ఓపెన్ గా అన్నీ చెప్పారన్నారు. ఏదో ఒక రకంగా వాళ్ళను ఇబ్బందులు పెట్టాలి, తద్వారా అందర్నీ కూడా భయాందోళనలకు గురి చేయాలన్నటువంటి ఒక ఆలోచన పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి ని టార్గెట్ చేయాలంటూ ఉద్దేశం లోపల ఇంటర్నల్ గా పెట్టుకొని వాళ్ళనుఅరెస్ట్‌చేశారని,ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఆధారాలు చూపించండి అని కోర్ట్ కూడా ప్రశించిందన్నారు. కేవలం భయభ్రాంతులకు గురిచేస్తున్నార న్నారు. ఏడాది నుంచి చూస్తున్నాం కూటమి నాయకులు మాట్లాడితే లిక్కర్ స్కామ్ అని మాట్లాడతార న్నారు. మ్యానిఫెస్టో లో జగన్ చెప్పిన విధంగా ఏదైతే ప్రజలు మద్యానికి బానిసకాకుండా ఆ కుటుంబాలు బాగుండాలని ఉద్దేశం పెట్టుకుని జగన్ ఆలోచనలు చేసారని, ఒక సీనియర్ నేత, దేశంలో అత్యంత సీనియర్ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మందు బాటిల్ చేతిలో పెట్టుకొని తమ్ముళ్ళు మీకు నాణ్యమైన మద్యాన్ని మంచి మందును ఇస్తానని బహిరంగ సభలలో నిస్సుగ్గుగా చెప్పడం ఆశ్చర్యం వేసిందన్నారు. గతంలో ఏ రాజకీయ నాయకుడైనా కూడా మీకు మంచి విద్యను ఇస్తాం మంచి ఆరోగ్యాన్ని అందజేస్తామని చెపుతారే కానీ బహిరంగ సభలో ఈ విధంగా చెప్పడం చూస్తుంటే ప్రజల బలహీనతలను కాష్ చేసుకోవాలని, వాళ్ళ సంసారాలు నాశనం చేయాలనుకునేలా చంద్రబాబు ఆలోచనలు ఉన్నాయన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఏదైతే కంజంషన్ తగ్గించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచారని, అయితే చంద్రబాబు కంజమషన్ ను పెంచారని, బెల్ట్ షాపులును విచ్చలవిడి చేశారని, రాష్ట్ర ఆదాయం తగ్గిందన్నారు. అధికారం లోకి వచ్చి ఏడాది అయిందని, హామీలు నెరవేర్చడం లేదన్నారు. అద్భుతాలు సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు అధికారం లోకి వచ్చి ఏడాదయింద న్నారు. జిఎస్‌టి తగ్గిపోయిందని, సర్వీసు టాక్స్ లు, రిజిస్ట్రేషన్ టాక్స్ లు తగ్గిపోయాయని, అన్ని రకాల ఆదాయాలు తగ్గిపోవడంతో సమాధానం చెప్పుకోలేక ప్రజలను మభ్య పెట్టుచున్నారన్నారు. గత ప్రభుత్వంపై బురద జల్లుతూ జగన్ ను పదే పదే టార్గెట్ చేశారన్నారు.హామీల అమలుపై ప్రజలకు చంద్రబాబు చెప్పుకోలేని పరిస్థితుల లో వున్నారు. 2014-2019చంద్రబాబుహయాంలో 2019 లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు దిగిపోయే సమయంలో ఖజానా లో రూ వంద కోట్లు మాత్రమే ఉన్నాయని ఈనాడు పత్రికే రాసిందన్నారు. ఖజానా ఖాళీ గా ఉన్న సమయంలో 2019 లో ముఖ్యమంత్రి అయిన వైఎస్ జగన్ అయిన తరువాత తూచా తప్పుకుండా ఎన్నికల హామీలను అమలు పరచారన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను ,ఎన్నో రకమైన సంస్కరణలను తీసుకొచ్చార న్నారు. 1.40లక్షల సచివాలయ ఉద్యోగాలు, 2.50 లక్షల వాలంటరీలు, ఆరోగ్యశ్రీని మెరుగు పరచడం, మెడికల్ కాలేజీలు, పోర్టులు ను అభివృద్ధి పరచారన్నారు. చంద్రబాబు అభివృద్ధి పనులు చేయలేక, ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడంతో ప్రజల్లో విలువ తగ్గిపోతోందన్నారు. దేశంలోయుద్ధం గురించి చర్చల జరుగుతున్న పరిస్తితులు ఉంటే అవి ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ఒక వ్యక్తిని కించ పరుస్తున్నారన్నారు. చంద్రబాబు అన్ని రంగాలలో విఫలం చెందారన్నారు. రాష్ట్రం అంతా బాగుండాలని, అన్ని ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటా మని, రాయలసీమ కు సంబందించిన ఏ ఒక్క అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. కర్నూలుకు వచ్చిన హైకోర్ట్ స్థానంలో బెంచ్ ఇస్తామని చెప్పుచున్నారని, మాకు బెంచ్ వద్దు, హైకోర్టు కావాలని కోరుచున్నామన్నారు.లాయూనివర్సిటీని తరలించార న్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి అమరావతిలో రాజధానిని నిర్మిస్తామని చెప్పుచున్నార న్నారు. పార్లమెంట్ ను రూ.1200 కోట్లతో కట్టారని, రూ 1000 కోట్లతో తెలం గాణ అసెంబ్లీని బ్రహ్మాండంగా కట్టారన్నారు. రూ 6 వేల కోట్లతో సచివాలయం, రూ 10 వేలకోట్లతో అసెంబ్లీని కడతామని చంద్రబాబు చెప్పుచున్నారన్నారు. గతంలో వందల కోట్ల కాంట్రాక్టు పనులకు టెండర్లు వున్నప్పుడు మొబలైజేషన్ అడ్వాన్స్ లేకుండా పని చేసి దానికి తగ్గట్లుగా డబ్బులు ఇవ్వడానికి చట్టం తెచ్చారన్నారు. తిరిగి దానిని మోబీన్ వాళ్లకు అనుకూలంగా మార్చుకున్నా రని 40 వేల కోట్లు టెండర్ల పనులను రాజధానికి పిలిచా రని, రూ 4 వేల కోట్ల ను మొబలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి, రూ 4 వేల కోట్లను లంచాలుగా తీసుకున్నార న్నారు. లిఅన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయాలి.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయాలనిఅడిగితే బనక చర్ల అని చంద్రబాబు మభ్యబాబు పెడుతున్నారన్నారు. అధికారం లోకి వచ్చి ఏడాడవుతున్నా పెన్షన్ల తప్ప ఏ ఒక్క పథకాన్ని ఇవ్వడం లేదన్నారు. అమ్మఒడి ఇవ్వలేదు .మహిళలకు చేయూత ఇవ్వడం లేదు,ఏడాదిపాటు ప్రజలకుపథకాలను ఎగర కొట్టార న్నారు. చట్టాలను చంద్రబాబు అనుకూలంగామార్చుకుంటూరాజకీయప్రత్యర్ధులను ఇబ్బందులకు గురిచేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,బీసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్, గౌస్ ఖాన్, జానం రవీంద్ర యాదవ్, సుగవాసి శ్యామ్,పట్టణఅధ్యక్షుడు నవాజ్, ఖలీల్, చుక్కా అంజనప్ప, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టమోటా ధరల పతనంతో అప్పుల ఊబిలో అన్నదాతలు

- మద్దతు ధరలు కల్పించి జాక్ పాట్ విధానాన్ని రద్దు చేయాలి
- టమోటా రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ వెల్లడి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** టమోటో ఎగుమతులలో ఆసియా ఖండంలోనే మదనపల్లి మార్కెటుకు ప్రత్యేక గుర్తింపు ఉంది.అంతేకాకుండా మదనపల్లి డివిజనులో టమోటా సాగుకు అనువైన వాతావరణ పరిస్థితులు నెలకొని ఉన్నాయి.సాగునీటి కొరతతో ఉద్యానవన పంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో టమోటా సాగుకు ప్రాధాన్యత సంతరించుకుంది.వేసవిలో టమోటా సాగుకు మదనపల్లి డివిజన్లో అనువైన వాతావరణ పరిస్థితులతో పాటు మంచి దిగుబడులు వస్తాయి.ఇందుకుగాను ఒక ఎకరం తీగ టమోటా పంట సాగుకు రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది.టమోటా సాగులో మాత్రమే రైతులు గిట్టుబాటు ధరలు లభిస్తాయన్న విశ్వాసంతో పెద్దఎత్తున పంట సాగు జరుగుతుంది.అయితే ఈ ఏడాది రైతుల ఆశలు అడియాశలుగా మారాయి.గిట్టుబాటు ధరలు రాక మద్దతు ధరలు లేక పెట్టుబడులు రాబట్టుకోలేని దయనీయ పరిస్థితుల్లో రైతులు అల్లాడుతున్నారు.ఈ పరిస్థితులపై యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కలిచెట్ల రెడ్డి గణేష్ తీవ్రంగా స్పందించారు.ధరలు పెరిగినప్పుడు వెంటనే స్పందించే పాలకులు,ప్రభుత్వం ధరలు పడిపోయినప్పుడు మాత్రం రైతులను ఆదుకోవడానికి కనుచూపుమేర ఎవరు కానరారని విమర్శించారు.ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోటానికి మార్కెట్టుకు తీసుకువస్తే,గిట్టుబాటు ధర లేకపోవడం మద్దతు ధర రాకపోవడంతో రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటు అన్న చందంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.దానికి తోడు 10శాతం కమిషన్,జాక్ పాట్ విధానం రవాణా ఖర్చులు పెరిగిన కూలీల రేట్లు రైతుకు శిరోభారంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి టమోటో రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో యువశక్తి ఫౌండేషన్ టమోటా రైతులు అండగా పోరాటం సాగిస్తుందని కలిచెట్ల రెడ్డి గణేష్ స్పష్టం చేశారు.

## బిజెపి కార్యాలయంలో మండల పార్టీ కమిటీల ఏర్పాటు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో మండల కమిటీని ఏర్పాటుచేసుకోవడంజరుగింది.కమిటీలో అన్నివర్గాలకు, సామాజిక సమీకరణలు దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ నిర్ణయించడం జరిగింది. ఈకార్యక్ర మంలో ప్రత్యేక పరిశీలకులుగా గౌరవ అడ్వకేట్ వై, సురేష్ రాజు సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.కన్వీనర్ గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతం విషియంలో అన్నమయ్య జిల్లాలో కోడూరు ను అగ్రస్థానంలో నిలపాలని తగు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కిసాన్ మోర్చా అద్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ పార్టీ సిద్దాంతం గురించి విపులంగా వివరించారు, రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు బిజెపి పట్ల మరింత ఆకర్షితులౌతున్నారని వివరించారు, చివరిగా మండల అధ్యక్షులు సాయం శ్రీధర్‌కొత్తగానియమితులైన పదాధికారులకు, సీనియర్ నాయకులకు, బిజెపిశ్రేణులకు, మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపాన శనివారం విస్తృతంగా వాహనాలు చేపట్టి వాహనదారుల లైసెన్స్ పత్రాలు తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు శనివారం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరి ఉండాలని అన్నారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని వాహనదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన మంత్రి మండిపల్లి

- ఆయన వెంట విచ్చేసిన జయచంద్రా రెడ్డి,టిడిపి నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిశనివారం తంబళ్ల పల్లె ఇంచార్జి జయచంద్రారెడ్డితో కలిసి మదనపల్లె పట్టణం,పిపిఆర్ కన్వెన్షన్ హాల్ నందు హరిత,సందీప్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పెళ్లివారు మంత్రికి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.అదేవిధంగా ఈ రిసెప్షన్ కు విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. టిడిపిశ్రేణులుఅధికసంఖ్యలో తరలి రావడంతోపిపిఆర్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణం సందడి వాతావరణంనెలకొంది.పలు వురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ ఏనుగు మల్లమ్మ జాతర మహోత్సవం



**ఆలయ ధర్మకర్త మదన్మోహన్ రెడ్డి,పూజారి రామ్మూర్తి వెల్లడి**

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు వెలసిన శ్రీ ఏనుగు మల్లమ్మ జాతర మహోత్సవం నేటి నుండి అనగా 18వ తేదీ (ఆదివారం) ప్రారంభమవుతున్నట్లు ఆలయ ధర్మకర్త మదన్మోహన్ రెడ్డి,పూజారి రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ జాతరలో భాగంగా తొలి రోజయిన 18వ తేదీ ఉదయం 8 గంటలకు సుప్రభాత సేవ,మంగళ వాయిద్యాలతో గణపతి పూజ,పుణ్యాహవాచనం, కంకణధారణ,అఖండదీపారాధన,ధ్వజస్థంభ పూజ,9 గంటలకు అమ్మవారికి పంచామృతాలు మరియు పసుపునీళ్లతో అభిషేకము, కుంకుమార్చనలు,మహామంగళహారతి,తీరప్రసాద వినియోగం సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి అశ్వవాహనముపై ఊరేగింపు కార్యక్రమములు ధరణి అండ్ విజయ్ కుమార్ రెడ్డి (గుండ్ల గుట్టవారిపల్లి)చే నిర్వహించబడునన్నారు. 19వ తేదీ సోమవారం ఉదయం 7-30 నుండి 10-30 గంటల వరకు అమ్మవారికి విశేష అభిషేకం,అర్చనలు,మహా మంగళహారతి,తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి గజవాహనంపై ఊరేగింపు కార్యక్రమములు కావ్య,బైరెడ్డి క్రిష్ణారెడ్డి (హైదరాబాదు)లచే జరుపబడునన్నారు. అదేవిధంగా 20వ తేదీ (మంగళవారము) ఉదయం 6-30 గంటలకు అమ్మవారికి విశేష పంచామృతాలు, పండ్లరసాలు,నుగంధ ద్రవ్యాలతో అభిషేకం,అక్కదేవతలకు పూజ,తిరుమల శ్రీ వెంకటేశ్వరునికి పూజ,మధ్యాహ్నం 2-30 గంటలకు జ్యోతులు మోయుట,తదుపరి బోనాలు రాత్రి 8 గంటలకు భజనలు,పిల్లనగ్రోవి కట్టలు,కోలాటం,మేళ తాళాలతో అమ్మవారి గ్రామోత్సవము హంస వాహనముపై ఊరేగింపు అత్యంత వైభవంగా జరునబడునన్నారు. కావునభక్తాదులు,గ్రామ ప్రజలు పైకార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.



# పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మద్దిరేవుల గ్రామపంచాయతీ ఈడిగపల్లి , నెహ్రూ నగర్ సోమలవాండ్ల పల్లిలో వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహించి గ్రామ ప్రజలకు బీపీ , షుగర్ పరీక్షలు చేయించి , రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్చతపై ర్యాలీ , గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రజనీశ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ పరికరాల వలన కలిగే అనార్థాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం మద్దిరేవుల గ్రామ సర్పంచ్ చంద్రమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని , తొట్లను శుభ్రం చేయించి , త్రాగునీటి బోర్లు , మురికానీటి కాలువలను క్లాప్ మిత్రులతో బ్లీచింగ్ చెల్లించడం జరుగుతుందన్నారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి చెత్త , పొడి చెత్త ను వేరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది నందిని , లావణ్య , వైద్య సిబ్బంది విజయ కుమారి , సెక్రటరీలు వేణుగోపాల్ , సిరిబాబు , అరుణ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.